విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

అధికారుల పనితీరుకు స్పందన, ఎస్‌డీజీ గీటురాయి

ప్రజల ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు

ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు: ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు 'స్పందన' అద్దం పట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా శాఖ కార్యదర్శి జి.ఎస్.ఆర్.కె.ఆర్. విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్.డి.జి), సాధన, స్పందన కార్యక్రమాల అమలుపై మంగళవారం స్థానిక జి.జి.హెచ్, ప్రాంగణం లోని ఆడిటోరియంలో ప్రకాశం, బాపట్ల, జిల్లాలకు చెందిన అధికారులకు నిర్వహించిన అవగాహన మరియు సమీక్షాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేశ్ కుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తమ జిల్లాలలో ఎస్.డి.జి. స్పందన కార్యక్రమాలను అమలు చేస్తున్న విధానాన్ని వివరించారు. స్పందన అర్జీలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్.ఎల్.ఏ. లోపు అర్జీలను పరిష్కరిస్తున్న తీరును అభినందించారు. పిటీషన్లు రీఓపెన్ కాకుండా సమర్థంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా ఈ కార్యక్రమానికి "స్పందన" అని పేరు పెట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ ఆలోచనా విధానానికి తగినట్లుగా అధికార యంత్రాంగం స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పట్ల కూడా ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి వాటి సాధనకు చిత్తశుద్ధితో పని చేయాలని విజయ్ కుమార్ స్పష్టం చేశారు. క్రీ.శ. 2000 ఏళ్లు దాటినా ధనిక, పేదల మధ్య తీవ్రస్థాయిలో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి మిలీనియం డెవలప్మెంట్ గోల్స్ (ఎం.డి.బి) పేరుతో ప్రపంచ దేశాలు చర్యలు: చేపట్టినా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో మరింత సూక్ష్మంగా ఐక్యరాజ్య సమితి 2015 సంవత్సరంలో అభివృద్ధి లక్ష్యాలను ఏర్పరచుకుందని ఆయన తెలిపాడు. పేదరికం, ఆకలిని నివారించి మంచి ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన తాగునీరు అందించడం వంటి 17 లక్ష్యాలను పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలు, కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాలను సాధించేలా ప్రతి ఉద్యోగి తప స్థాయిలో పనిచేయాలంటూ వీటి నేపథ్యాన్ని వివరించి విజయ్ కుమార్ సూర్తిని నింపారు. ప్రజల కనీస ప్రాదమిక అవసరాలు తీర్చడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించడంపై ద ృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. ఈ సేవ చేసే స్థితిలో ఉండడాన్ని ఉద్యోగులు తమ అదృష్టంగా భావించాలని ఆయన చెప్పారు. కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి దిశగా చేసిన ఈ సూచనలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేసేలా చూస్తామని చెప్పారు. స్పందని పిటిషన్ల పరిష్కారంలో బాణ్యత ఉండేలా మరింత దృష్టి పెడతామని తెలిపారు. ఎస్.డి.జి. సాధనపైనా ప్రత్యేక శ్రద్ధ పెడతామని చెప్పారు. పేదరిక నిర్మూలన, మెరుగైన జీవనోపాధి, బాలికలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను ఈ సందరరేగా ఆయన వివరించారు. బాపట్ల కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను తమ స్వంత సమస్యలుగా భావించి అధికారులు వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెరుగైన సమాజం కోసం ఎస్.డి.జి. లక్ష్యాల సాధనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ మాలిక గార్గ్ మాట్లాడుతూ ఎస్.డి.జి. స్పందన అంశాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంపై ఉద్యోగులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిబ్బందిలో జవాబుదారీతనం పెరిగేలా, ప్రతి అర్జీని సీరియస్‌గా తీసుకుని సమర్థంగా సేవలందించేలా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమరావతి నుంచి వచ్చిన పాఠశాల విద్యా కమిషనర్ విజయదుర్గ, మహిళా 146 సంక్షేమ శాఖ రాష్ట్ర. కోఆర్డినేటర్ సునీత, పురపాలక శాఖ అదనపు డైరెక్టర్ రవీంద్రబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ ఎన్.వి.భాస్కరరావు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్‌బాబు, గ్రామీ వార్డు సచివాలయాల ప్రాజెక్ట్ లీడర్ అశోక్, ఆర్.టి.జి.ఎస్. ప్రతినిధి స్పిజన్, బాపట్లలోని ఎక్స్‌టెన్ ట్రెనింగ్ సెంటర్ శిక్షకులు శ్రీనివాసరావు వివిధ రంగాలలో ప్రకాశం జిల్లా ప్రగతి తెలియజేశారు. దీనిని మరింత మెరుగుపరుచుకోవడానికి సూచనలు చేశారు. బాపట్ల జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, బాపట్ల డీఆర్వో లక్ష్మీశివజ్యోతి, ప్రకాశం డీఆర్వో ఆర్.శ్రీలత, మాన్యాపురం సబ్ కలెక్టర్ మాధవన్, పి.పి.ఓ వెంకటేశ్వర్లు, స్పందన సూపరింటెండెంట్ బాగజ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకురాలు చిన్నమ్మ మృతి

విశాలాంధ్ర-హనుమంతుని పాడు: కనిగిరి మండల పరిధి లోని ఎనిమిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బాలు ఓబుల్‌రెడ్డి (బజాజ్ షోరూం) తల్లి బాలు చిన్నమ్మ అనా రోగ్యంతో మంగళవారం మరణించారు. ఈ విషయం తెలి సిన వెంటనే కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు హనుమంతునిపాడు టీడీపీ మండల అధ్యక్షుడు స్థానికొమ్ము తిరుపతిరెడ్డి చిన్నమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హనుమంతునిపాడు టీడీపీ మండల నాయకులు గాయం రామి రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'కస్తూర్బా' ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-ముండ్లమూరు: ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2023-2024 వచ్చే విద్యా సంవత్సరానికి 6వ తరగతితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్య అభ్యసించేందుకు ఆన్లైన్లో వచ్చే నెల ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఆవుల సునీత తెలిపారు. బడి బయట పిల్లలు, పేద పిల్లలు, అనాథ పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ పరిధిలోగల బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో1 సీటు, 8వ తరగతిలో1 సీటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వారి మొబైల్‌కు సందేశం వస్తుందన్నారు.

రామాలయానికి విరాళం

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండలంలోని ఉమామహేశ్వరపురం అగ్రహారంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ లక్షన్నర రూపాయల విరాళాన్ని మంగళవారం అందజేశారు. దర్శిలోని క్యాంపు కార్యాలయంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చింతల అంజిరెడ్డి, వేముల శ్రీనివాసులకు నగదును అందజేశారు. గ్రామస్తులు ఐక్యంగా రామాలయ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.

మారెళ్ళలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండలంలోని మారళ్లలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచి గోపనబోయిన వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎన్ ఎన్ రాధాకృష్ణ దగ్గరుండి పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తల చర్యలలో భాగంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ ప్రధాన వీధులలో చెత్తాచెదారం మురుగు మట్టి రోడ్డు వెంబడి చిల్ల చెట్లు తొలగిస్తూ తీసి వేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోపన బోయిన శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రత్తయ్య, బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహాలు ప్రారంభోత్సవానికి సిద్ధం

విశాలాంధ్ర-ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న గృహాలను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభోత్సవానికి లబ్ధిదారులు సిద్ధంగా ఉండాలని గృహ నిర్మాణ శాఖ ఈ ప్రసాద్ రావు అన్నారు. స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 208 గృహాలు పూర్తి చేయాలనీ ఆదేశించామన్నారు. అందులో 156 గృహాలు పూర్తి అయ్యాయని మిగిలిన 52 గృహాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని గ ృహనిర్మాణ సచివాలయం సిబ్బందికి ఆదేశించామన్నారు. గ ృహ నిర్మాణాలలో సచివాల సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నిరీక్షణ రావు, ఏఈ హనుమంతరావు, సచివాలయ గృహ నిర్మాణ అసిస్టెంట్లు, ప్రసన్న, అనూష, దిలీప్, రోబో సింగ్, నాయక్, అనూష, మజ్జు, ఫర్త వర్క్ ఇన్స్పెక్టర్లు చెన్నకేశవులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అశ్రద్ధ వద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు: ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అశ్రద్ధ చేయకుండా వైద్యుల సలహాలు పాటించాలని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బొప్పుడివారిపాలెంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే మీ గ్రామాలలో గల డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లోకి వెళ్లి వైద్య సిబ్బందిని సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు .వ్యాధి తగ్గ నప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యాధికారిణి సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 30 మందికి షుగర్ పరీక్షలు, 15 మందికి బీపీ పరీక్షలు, ఇద్దరు గర్భిణీలు, 8 మందికి జలుబులు దగ్గులు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, సిహెచ్ఓ దీప్తి, ఆషాలు జేటీఎస్ బేగం, యేసు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలుటౌన్: శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది పోకల వెంకట రామారావు అలివేలు మంగతాయారు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఒంగోలు రిమ్స్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వైద్య నిమిత్తం వచ్చే రోగులు 300 మందికి భోజనం ఏర్పాటు చేశారు. కోసూరి శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, చౌదరి. రామకృష్ణ పాల్గొని అన్నదానం చేశారు.

నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం

విశాలాంధ్ర-దర్శి: దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడుగా అర్హత వేతుకు నిరసనగా కార్యక్రమాలు మరియు నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను తగలపెట్టారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వం భయభ్రాంతులు చేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా రాహుల్ గాంధీ భయపడే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ అరాచకాలను రాహుల్ ఎప్పటికప్పుడు ఎండగుతున్నారన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ దేశం ఆర్థిక ఊబిలో కూరుకుపోతుందని, కాపాడమని పార్లమెంట్లో రాహుల్ గాంధీ మాట్లాడితే అది దేశద్రోహమని బిజెపి వారు చిత్రీకరించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం నిజాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల అధ్యక్షులు కర్ల పుల్లారెడ్డి, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిమల్లె పొలీస్, దొనకొండ మండల అధ్యక్షులు యద్దనపూడి చిన్నకోటయ్య ముండ్లమూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి ప్రభుదాస్ కొచ్చేడు మండల అధ్యక్షులు కాటం రమణారెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుట్లూరు జయసింహారెడ్డి తాళ్లూరు మండల అధ్యక్షులు కరిమల పిసిసి సభ్యులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కందుల పాదయాత్రకు జనం బ్రహ్మారథం

విశాలాంధ్ర-కొనకనమిట్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి, పశ్చిమ ప్రాంతమ ప్రజలకు సాగు తాగునీరు అంది ప్రజలు సంతోషంగా ఉంటారని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. కం దుల చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా మూడో రోజు మంగళవారం మునగపాడు వెలిగండ్ల మంగాపురం నాగరాజు గుంటజరిగిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టుతో పాటు మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తామని, మార్కాపురం జిల్లా అయితే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రైతన్న ఫలాలకు ధరలు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. పాదయాత్ర అధ్యక్షత వహించిన మండల టిడిపి అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ నారాయణరెడ్డి గెలుపు కోసం మనమందరం సైనికుల పని చేసే గెలుపుకు కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు రాబట్టుకోవాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నుల కోసం నారాయణరెడ్డి అన్న గతంలో పాదయాత్ర చేపట్టి రెండో టన్నెల్ సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య మార్కాపురం మాజీ జెడ్పీటిసి సభ్యుడు క్లస్టర్ ఇంచార్జి కందుల రామ్ రెడ్డి నాయకులు కనకం నరసింహారావు తెలుగు యువత నియోజకవ కార్యదర్శి సర్పంచి పిసుకుదేవ్ జవ్వాజి భాషా ప్రతి నాయుడు ముప్వా కాటమరాజు వెంపాటి శ్రీకాంత్ రెడ్డి టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, స్కేల్లు, పెన్నులు, రబ్బర్లు, పెన్సిల్లు, మెండర్లు మొదలైన పరీక్ష సామాగ్రిని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొర్రా.వెంకటరత్నం మాట్లాడుతూ పరీక్షల విధి విధానాలను వివరించి, విద్యార్థులందరు నూరు శాతం ఉత్తీర్ణత సాధించుటకు తగిన సూచనలు తెలియజేశారు.దాత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి పట్టుదలతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని తెలియజేశారు. ప్రధానోధ్యా యులు బొర్రా వెంకట రత్నం, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య ను అభినందించగా, విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న కాలనీలకు రూ.5లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పామూరు: జగనన్న కాలనీలకు ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు సరిపోవటం లేదని, అలాగే సిమెంటు ఇసుక ,ఉచితంగా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొనుటకు వెనుకాడుతున్నారని, నిర్మాణం ప్రారంభిస్తే ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవని, అప్పులు తెచ్చుకునే పరిస్థితి లేక చాలామంది లబ్ధిదారులు జగనన్న కాలనీ నిర్మాణాలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ.5 లక్షలతో పాటు సిమెంటు, ఇసుక ఉచితంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేరళ, తమిళ నాడు రాష్ట్రాలలో రూ.4.80 లక్షలు ఇస్తున్నారని, ఏపీలో కూడా రూ.5 లక్షలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, సీపీఐ నాయకులు అబ్బిసెట్టి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీజీ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఎల్బీ గంగాధర్‌రావు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను విస్తృతంగా నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ఒంగోలు సుందరయ్య భవనంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. జిల్లా కమిటీ అనంతరం ఎల్బీ గంగాధర్‌రావు 20వ వర్ధంతి జరిగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్బీ గంగాధర్ రావు విద్యార్థి ఉద్యమ దశ నుంచే వచ్చారన్నారు. ఆయన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాను, సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగాను, పొలిట్ బ్యూరో సభ్యులుగాను పనిచేస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించారన్నారు. ఆసమయంలోనే నల్లమల అడవులలో రహస్య జీవితాన్ని గడుపుతూ పార్టీ ఉద్యమాన్ని నిర్మించేందుకు చాలా కృషి చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల మీద బలమైన ఉద్యమాన్ని నిర్మించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. భూమిపై ఆధిపత్యం ప్రజలదే సర్వాధికారం ఉండాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు భూమిని పేదలకు దక్కకుండా కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకృతి వనరులను, కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ దేశ సంపదను వారి చేతుల్లో పణంగా పెడుతున్నారన్నారు. ముందుగా ఎల్బిజి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, వై సిద్దయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి కంకణాలాంజనేయులు, షేక్ మాబు ఎం రమేష్ డి సోమయ్య వెల్లంపల్లి ఆంజనేయులు ఊసావెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ విజయవంతం చేయండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పీసీపల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు రోజువారి వేతనం కనీసం రూ 600 రూపాయలు కూలీ చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రజా వ్యతిరేక నిర?యాలను నిరసిస్తూ సక్రమంగా అమలు చేయాలని ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధి కూలీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. . మంగళవారం పెద చెర్లోపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని చేస్తున్న ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా మాట్లాడుతూ యూపీఏ వన్ ప్రభుత్వంలో ఉపాధి చట్టాన్ని వామపక్షాల సహకారంతో సాధించుకోవడం జరిగిందన్నారు. ఆరోజు చేసినటువంటి నిబంధనలు చట్టపరిధిలో నేడు అమలు జరగటంలేదన్నారు. పని ప్రదేశాలు సౌకర్యాలు, పనిముట్లు ,రవాణా బాడుగలు ,సమ్మర్ స్పెషల్ ప్రభుత్వం అంచలంచడగా తొలగిస్తుందన్నారు.నిధులుకోత పనిదినాలకోత విధించి చివరికి ఉపాధి కూలీల ఆకలి చావులకు నిలయంగా మారిపోయిందని ఆకలి కేకలు పోవాలంటే ఉపాధి కూలీలందరూ చలోఢిల్లీ బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్ప హక్కులు అమలు జరిగే పరిస్థితిలేదన్నారు. పేదలను దోచుకుని పెద్దలకు పంచి పెడుతున్న మోడీ విధానాలపై పోరు జెండా ఎగరేయాలన్నారు. అదానీ అంబానీలకు లక్షల కోట్లు ప్రజా సంపాదన ధారాధత్తం చేస్తూ వేలకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని బ్యాంకులనుండి లూటీచేసి విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నటువంటి విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి దోపిడీదారులకు రక్షణకవచంగా కేంద్రం నిలబడిందన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాని అకౌంట్లో రూ15 లక్షల రూపాయలు జమ చేస్తామంటూ ప్రజలను నమ్మించి నట్టేటముంచిన మోడీ విధివిధానాలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. హరించకపోతున్న హక్కులను కాపాడుకోవాలంటే పోరాటం తప్ప మరో గత్యంతరంలేదని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ప్రతిపక్షాలు సైతం మోడీ విధానాలనుకు గొడుగులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. వామపక్షపార్టీలు ,సంఘాలు, లౌకికపార్టీలు, కార్మిక వర్గ పార్టీలు మాత్రమే ఈరోజు మోడీని ప్రశ్నిస్తున్నాయని ప్రజలను మభ్యపెట్టుటకు మతోన్మాద అజెండాను ముందుకు తెస్తున్నాయని ప్రజలు అర్థం చేసుకొని హక్కుల కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్లు ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, సుశీల, భవాని, సుబ్బమ్మ, సరోజినమ్మ, నాగరత్నమ్మతో పాటు సుమారు 200 మంది కూలీలు పాల్గొన్నారు.

ప్రధాన్ మంత్రి మత్స్య యోజనపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రధాన్ మంత్రి మత్స్య యోజన పథక విశిష్ట లక్షణాలు, వినియోగించిన నిధులు, లబ్దిదారులు, ఉత్పత్తి, ఎగుమతి, లక్ష్య సాధన మరియు చేపల వ్యాపారుల మద్దతుకై ఉప పథకం అమలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.దీనికి అడిగిన కేంద్ర మత్స్య, పశు సంరక్షణ మరియు పాడి పరిశ్రమ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల సమాధానమిస్తూ ఆత్మ నిర్భార్ భారత్ పాకేజ్ క్రింద రూ. 20,500 కోట్ల పెట్టుబడితో 2020-21 నుండి 2024-25 వరకు సాగే ప్రదాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని కేంద్ర ఆమోదించిందని, లబ్ది ఆధారిత మరియు లబ్ది లేని ఆధారిత అనే రెండు ప్రత్యేక భాగాలుగా వుండే ఈ పథకం క్రింద చేపల ఉత్పత్తి,ఉత్పాదకత, మౌలిక సదుపాయం - పంట అనంతర నిర్వహణ మరియు మత్స్య నిర్వహణ, నియంత్రణ అనే మూడు విస్తృత భాగాల క్రింద రక్షణ కార్యక్రమాలు నిర్వహించ బడునని, ఉత్పత్తి,ఉత్పాదకత, సాంకేతికత, నాణ్యత, పంట అనంతర మౌలిక సదుపాయం, నిర్వహణ, ఆధునీకరణ, విలువల బలోపేతం, సామర్థ్య గుర్తింపు, మత్యకారుల సంక్షేమం తదితర విషయాలకు సంబంధించి క్లిష్టమైన అంతరాలు పరిష్కరించడం ఈ పథక విశిష్ట లక్షణాలని తెలిపారు.దేశం మొత్తంలో మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 12,03,503.50 లక్షలు కాగా, రూ. 4,53,637.01 లక్షలు కేంద్ర వాటాకు గాను రూ. 2,10,343.16 లక్షలు విడుదల చేయబడిందని, ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 2,12,102.97 లక్షలు కాగా, రూ. 54,488.28 లక్షలు కేంద్ర వాటాకు గాను రూ. 18,659.97 లక్షలు విడుదల చేయబడిందని మరియు దేశం మొత్తంలో 10,21,529 మంది లబ్దిపొందగా, ఆంధ్రప్రదేశ్ సంబంధించి 1,20,925 మంది లబ్ది పొందారని తెలిపారు. 2023-24 బడ్జెటులో రూ.6,000 కోట్లుతో ఒక క్రొత్త ఉప పథకాన్నికూడా కేంద్రం ఆమోదించినదని మరియు దేశంలో 2021-22 లో ఆల్ టైం రికార్డుగా 162.48 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగి రూ. 57,586 కోట్లు ఎగుమతి ఆదాయం వచ్చిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

పోషక పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-గిద్దలూరు: స్థానిక సెక్టార్-1లో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. కొంగలవీడు సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న, సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పౌష్టికాహారం వల్ల కలుగే ప్రయోజనాలను గర్భిణీ స్త్రీలకు, మరియు తల్లులకు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా పుడతారని పిల్లలు పుట్టిన తర్వాత ఎటువంటి ఆహారం తీసుకోవాలో వారికి తెలిపారు. గర్భిణులు, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన చింతల చెరువు

విశాలాంధ్ర-కనిగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ జగన్ పాలనలో ఆనందంగా ఉన్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని తిరిగి 2024లో సైతం జగన్‌ను సీఎం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కనిగిరి నియో జకవర్గంలో తిరిగి వైసీపీ జెండా ఎగరేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

జగనన్న కాలనీలకు రూ.5లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కనిగిరి: జగనన్న కాలనీలకు రూ. 5 లక్షల ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి పి రామారావు అన్నారు. మంగళవారం స్థానిక కనిగిరి ఆరో వార్డు సచివాలయంలో నిరపత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలకు 32 లక్షల మంది జగనన్న కాలనీ ఇవ్వడం జరిగిందని, కాలనీలో నిర్మించుకొనుటకు లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న రూ. 1.80 వేలు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలో ప్రారంభించడానికి వెనుక ముందు ఆడుతున్నారు .కాలనీలలో నిర్మించుకోలేక పోతే పట్టాలు రద్దు చేస్తామని ప్రభుత్వం ఒకవైపు బెదిరింపులకు గురి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పతిత్రాత్మకంగా జగనన్న కాలనీలకు రూ. 1.80 వేలు ఏమాత్రం సరిపోవు. ప్రభుత్వ లెక్కల ప్రకారం యూనిట్ ధర 1,50,000 రూపాయలు నిర్మాణానికి ఖర్చవుతుంది. నాలుగు యూనిట్లకు ఆరు లక్షల రూపాయలు అయితేనే జగనన్న కాలనీలో నిర్మాణం చేపట్టడానికి వీలుపడదు. కాలనీ లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలతో పాటు ఉచితముగా ఇనుము ఇటుక ఇసుక ఉచితముగా ఇవ్వాలని అదేవిధంగా గత ప్రభుత్వం నిర్మించిన తీసుకో కాలనీలు 90 శాతం పనులు పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు ఈరోజుకి టిడ్కో గృహాలను ఇవ్వలేదు వీటిపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయాలలో సోషల్ వెల్ఫేర్ అధికారికి డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షరీఫ్ ,అమృల్లా, హిమాంహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణానికి సిద్ధమేనా వలరాజు: వుట్లా సీతయ్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం: టీడీపీ ప్రస్తుత మండల పార్టీ కన్వీనర్ వలరాజు, సీనియర్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ కన్వీనర్, కొందరు నాయకులు స్పందించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ వుట్ల సీతయ్య ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సీతయ్య మాట్లాడుతూ డాక్టర్ మన్నే రవీంద్ర గత 30 సంవత్సారాల నుండి పార్టీని కాపాడుతున్న వ్యక్తి అని అన్నారు. ఒక వైపు యర్రగొండపాలెం నియోజకవర్గంలో పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ, తెలుగుదేశం పార్టీకి అబివృద్ధికి అన్నివిదాల కృషి చేస్తున్న వ్యక్తి అని అన్నారు. నిన్నటి రోజున రవీంద్ర నియోజవర్గంలో ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నారని వలరాజు అతని వర్గం డాక్టర్ డబ్బులు వసూలు చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని కొట్టిపారేశారు. త్రిపురాంతకం మండలంలోని కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం ఉద్యోగాలు అమ్ముకున్నారని అన్నారు. మీరు నిజంగా తీసుకోకుంటే దేవుని వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని అన్నారు. నేను మీరు తీసుకున్నారని ప్రమాణం చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీసీ లకి మండల పార్టీ పదవి ఇప్పించటంలో డాక్టర్ మన్నే రవీంద్ర కృషి ఎంతగానో ఉన్నదని అన్నారు. మండల పార్టీ కన్వీనర్ వలరాజుకు ఇప్పించింది కూడ రవీంద్రనే అన్నారు. డాక్టర్ మన్నే రవీంద్రను విమర్శించే స్థాయి మీలో ఎవరికి లేదని వలరాజు అతని వర్గ నాయకులపై మండి పడ్డారు. మంత్రి సురేష్ వద్ద నుండి 20లక్షలకు అమ్ముడుపోయిన గనులు మీలోనే వున్నారని విమర్శించారు. 20 సంవత్సారాల నుండి గ్రామంలో ఎన్నిక జరిగిన తెలుగుదేశం తరుపున నిలబడి అనేకమార్లు గెలిచిన ఘనత మాకుటుంబానికి ఉందని పరిమి శ్రీను అన్నారు. జెడ్పీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం తరుపున పోటీచేస్తున్న నాకు సహకరించకుండా వైసీపీకి సహకరించిన నాయకులు మీరు అని వారిపై మండి పడ్డారు. యాదవ సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన గనుడు మన్నే రవీంద్ర అని పాపయ్య కొనియాడారు, మండల పార్టీ కన్వీనర్ వలరాజు రవీంద్ర పై చేసిన వ్యాఖ్యలపై వెనక్కి తీసుకొని డాక్టర్ రవీంద్ర కి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మోటకట్ల రామిరెడ్డి, అలవాల శ్రీనివాసరెడ్డి, చిన్న ముర్తెయ్య, హుస్సేన్, సుబ్రమణ్యం, వెంకట్రావు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మంగళవారం దర్శి ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో కోలాటాలు ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలని ఆమె అన్నారు. అనంతరం చైర్మన్ వెంకయ్యమని పాఠశాల ఉపాధ్యాయులు తెలుగు ఉపాధ్యాయ ఇతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. దర్శి పొట్టి శ్రీరాములు వీధిలోని అంగన్వాడీ పాఠశాలలోని హ్యాండ్ బోర్ ను పరిశీలించారు. జిల్లా పరిషత్ నిధులతో ఇటీవల మరమ్మతులు చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం కౌశిక్ ఆహారం అందుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ఆపరేషన్ డైరెక్టర్ మాజీ ఎంపీపీ ఇతర దేవదానం వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి మాజీ సర్పంచ్ అధ్యక్షులు చింతలపూడి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ర్యాలీగా గుంటిగంగకు వైసీపీ నేతలు

విశాలాంధ్ర-తాళ్లూరు: ఏప్రిల్ నెల 8వ తేదీ జరగనున్న గుంటిగంగ తిరునాల మహోత్సవానికి మండలంలోని కొత్త పాలెం గ్రామానికి చెందిన వైసీపీ అధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామానికి చెందిన జెడ్పీటీసీ మారం వెంకట్ రెడ్డి అధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు విద్యుత్ ప్రభ ఏర్పాటుకు తిరునాళ్లలో స్థల పరిశీలన నిమిత్తం వైసీపీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మంగళవారం గుంటిగంగ క్షేత్రానికి తరలి వెళ్లారు. వైసీపీ అధ్వర్యంలో ఏర్పాటుచేసే విద్యుత్ ప్రభను నిలిపేటందుకు స్థలాన్ని పరిశీలించి పార్టీ జెండాను పాతి బైక్ ర్యాలీగా ఆనందోత్సవాల మధ్య గ్రామానికి తరలి వెళ్లారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డికి మద్దతుగా వైసీపీ నేతలు, కార్యకర్తలు, యువత తరలిరావడం విశేషం.

ఎమ్మెల్సీ అనురాధను కలసిన వేణుబాబు

విశాలాంధ్ర-తాళ్లూరు: ఇటీవల ఎమ్మెల్సీగా విజయం సాధించిన పంచుమర్తి అనురాధను మంగళవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు. అనురాధ మాట్లాడుతూ టీడీపీకి యువత వెన్నెముకలా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో టీడీపీని విజయతీరాలకు చేర్చడానికి యువత కృషి చేయాలని ఆమె తెలిపారు. 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి తెలుగు యువత ఆధ్వర్యంలో విశేష కృషి చేస్తానని గొల్లపూడి వేణుబాబు ఆమెకు హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

348 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కాట్రగుంట గార్లదిన్నె గ్రామాల్లోని 348 పశువులు ఆవులు ఎద్దులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు గొట్లగట్టు పశువైద్యాధికారిని డాక్టర్ వి రాజ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. విధిగా ఈ టీకాలను వేయించుకోవాలని కోరారు. పశువైద్య సిబ్బంది బి రవీంద్ర బి శ్రీనివాసులు పోషకను పాల్గొన్నారు.

కురిచేడులో గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమం

విశాలాంధ్ర-కురిచేడు: దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం రెండోరోజు కురిచేడులో ఉదయం ఏడు గంటలకు, సాయంత్రం నాలుగు గంటల నుండి వాల్మీకి బజారులో గడపగడపకు కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం నుసం బజారులో సాయంత్రం వాల్మీకి బజారులో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరిస్తూ పలకరిస్తూ గ్రామస్తులను యువతను ఆనందముతో ముంచెత్తారు. ప్రతి ఇంటికి మన ముఖ్యమంత్రి అందిస్తున్న నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలు మీకు సంపూర్ణంగా అందుతున్నాయని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లం వెంకట నరసయ్య కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాసిం, రాష్ట్ర మత్స్యకారుల సలహా సంఘం అధ్యక్షులు షేక్ సైదా, సీనియర్ నాయకుడు మీరు పిచ్చిరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ ఎన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ మేరువ సుబ్బారెడ్డి, బెల్లం సురేష్, పిక్కిలి వెంకటేశ్వర్లు, అనుగొండ వెంకటేశ్వర్లు, అనుగొండ వెంకట్ నారాయణ, మేకల రాంబాబు, గ్రామ సర్పంచి కేసనపల్లి కిష్టయ్య, బెల్లం చంద్రశేఖర్, కల్లూరు పెద్దయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేజీబీవీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-వెలిగండ్ల: కస్తూరి బాలికల పాఠశాలలో 6,7, 8, 9 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లతోపాటు ఇంటర్మీడియట్ సీట్లకు ఆన్‌లైన్ దరఖాస్తుచేసుకోవాలని ప్రత్యేక అధికారి కొండమ్మ తెలిపారు. దరఖాస్తులను ఈ 27నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. సీట్ల వివరాలు ఆరవ తరగతి ప్రవేశాలకు 40 సీట్లు, ఏడవ తరగతిలో నాలుగు సీట్లు, ఎనిమిదో తరగతిలో మూడు సీట్లు, 9వ తరగతిలో మూడు సీట్లు, ఇంటర్మీడియట్ చేరే విద్యార్థులకు 40 సీట్లు ఎంపీసీ గ్రూపులో అవకాశం ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డుతో పాటు ఆరు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,తల్లిదండ్రుల ఆధార్ కార్డులు తండ్రి వృత్తి ఆదాయ సర్టిఫికెట్, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్లను జిరాక్స్ కాపీలను తీసుకొని రావలసిందిగా కోరారు. వివరాలకు 7702076048, 9705696386 నెంబర్లలో సంప్రదించవలసినదిగా సూచించారు.

ఉల్లాసంగా ఫేర్వెల్ సంబరాలు

విశాలాంధ్ర-కంభం: మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫేర్వెల్ సంబరాలను ఉల్లాసంగా జరుపుకున్నారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో ఆటపాటలాడి ఫేర్వెల్ పార్టీ సంబరాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పాఠశాల ముగింపు రోజుల్లో నిర్వహించే ఫేర్వెల్ పార్టీలు విద్యార్థులను రీఫ్రెష్ చేయడమేగాక, ప్రాథమిక దశను దాటి వెళ్ళే విద్యార్థులకు తీపి జ్ఞాపకాలుగా మిగిలివుంటాయని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు చదువుతో బాటు క్రమశిక్షణను కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్ భాస్కర్ నాయుడు, ఉపాధ్యాయురాలు కళ్యాణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీహెచ్.శ్రీనివాసులు, సిఆర్పీ.అనురాధ, పిఎంసి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతుల నికర ఆదాయం పెంచడమే లక్ష్యం

విశాలాంధ్ర-తాళ్లూరు: వ్యవసాయంలో సాగు ఖర్చులు తగ్గించి నికర ఆదాయం పెంచడమే రైతు ఉత్పత్తిదారుల సంఘ లక్ష్యం కావాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు లోని వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో గ్రామైక్య సంఘాల మహిళలతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మహిళా సంఘాలు కలిసి సమన్వయంతో పనిచేసి లాభసాటి వ్యవసాయాన్ని పొందాలని ఆయన తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎల్ విజయలక్ష్మి, ఏపిఎం దేవరాజు, సీసీ కోటేశ్వరమ్మ, వివోఏలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-దర్శి: దర్శి పట్టణంలోని సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాడపాకల సభ్యులు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మాడపాకల శ్రీను మాడపాకుల గురునాథం మరియు కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు మిఠాయిలు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వలి మాట్లాడుతూ దాతల సహకారంతో అనాథ వృద్ధులకు ఉచితంగా ఆశ్రయం కల్పిస్తూ వారి ఆరోగ్య సంరక్షిస్తూ వృద్ధ ఆశ్రమాన్ని దాతల సహకారంతో నడిపిస్తున్నామని దాతలు సహకరించాలని కోరారు.

నేడు వెలిగొండ ప్రాజెక్టు పై సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఉదయం ఒంగోలులోని సిపిఐ కార్యాలయ హాలులో సాగునీటి పారుదల ప్రాజెక్టుల పురోగతి - వెలిగొండ ప్రాజెక్టు పై సదస్సును నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈ సదస్సుకి ప్రధాన వక్తలుగా కాంగ్రెస్ పార్టీ మీడియా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ యస్ తులసిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష?,సిపిఎం రాష్ట్ర నేత,మాజీ పార్లమెంటు సభ్యులు పి.మధు, శాసనమండలి సభ్యులు కే.ఎస్ లక్ష్మణరావు, జనసేన పార్టీ నేతలు ఈదల హరిబాబు,షేక్.రియాజ్, లతో పాటు లోక్ సత్తా,సుపరిపాలన వేదిక,సిపిఐ (ఎంఎల్)నేతలు,ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక,యన్.జి రంగా కిసాన్ సంస్థ, ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ సంస్థ నేతలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు సత్వరం పూర్తి కావాలని ఆకాంక్షించే అభ్యుదయ కాముకులు సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుదాఘాతానికి నాలుగు గేదెల మృతి

విశాలాంధ్ర-పామూరు: ఒక రైతు నిర్లక్ష్యం కారణంగా రెండు కుటుం బాలకు చెందిన నాలుగు గేదులు విద్యుత్ షాక్‌తో దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని దూబగుంట్ల పంచాయితీలో మంగళవారం జరిగింది. ఒక రైతు ఇటీవల తన పొలంలో వరి పంట రక్షణ కోసం విద్యుత్ కంచె ఏర్పాటు చేసినట్లు తెలిసింది. వరి కోతలు ముగిసినప్పటికీ విద్యుత్ తీగలు స్థంభం దగ్గర అలాగే ఉండడంతో మేతకు పోయిన గేదలుకు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు బాధితులు వాపోయారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కోటపాటి రమణారెడ్డి కి చెందిన ఒక గేద, కాటం వారి పల్లికి చెందిన బూసి చంద్రశేఖర్ రెడ్డికి చెందిన మూడు గేదెలు మృతి చెందాయి. గేదలు విలువ రూ.3లక్షలు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఉచితంగా కంపోస్ట్ ఎరువు పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఇంటి యజమానులకు తడి చెత్త ద్వారా తయారుచేసిన కంపోస్ట్ ఎరువును కనిగిరి మున్సి పల్ వైస్ చైర్మన్ పులి శాంతి మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ డి వీ ఎస్ నారాయణ రావు, కౌన్సిలర్ దేవకీ రాజీవ్, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కేశవ, శానిటేషన్ సెక్రటరీ మాలకొండయ్య పాల్గొన్నారు.

మిర్చి పంట రక్షణకు సూచనలు

విశాలాంధ్ర-మద్రిపూడి: ప్రస్తుతం అకాల వర్షాలకు మిరప పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు ఉద్యానవన శాఖ డి సంధ్య మండలంలోని గ్రామాల్లో పర్యటించి తగు సూచనలను రైతులకు ఇచ్చారు. ప్రస్తుతం మిరప పంట కోత దశలో ఉంది. కళ్ళల్లో ఉన్న కాయలు తడవకుండా తార్పాల్ ఇన్స్పెక్టర్ తీసుకోవాలన్నారు. అధిక తేమ వల్ల పంట మీద ఉన్న కాయలకు కాయ కుళ్ళు తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని అన్నారు ముందు జాగ్రత్త సరిగా మాన్కోజోల్ 2.5 గ్రాములు, లేదా తయోపి నైట్ మీ ఫైల్ రెండు గ్రాములు, పిచికారి చేసుకోవాలన్నారు. పోషక మిశ్రమం 2.5 గ్రామ్స్ లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. వర్షాలు ఆగి పంట కోత కోసి ఎండ పెట్టేటప్పుడు కాయ కుళ్లు ఆశించిన కాయలను వేరుచేసి విడివిడిగా ఎండబెట్టుకోవాలన్నారు.

దొంగతనాలతో ప్రజలు హడలు

విశాలాంధ్ర-మద్దిపాడు: స్థానిక మండల కేంద్రంలోనూ, చుట్టు పరిసర ప్రాంతాలలో వరుసగా జరుగుతున్న దోపిడీ, దొంగతనాలతో మండల ప్రజానీకం హడాలెత్తిన పరిస్థితి. శుక్రవారం సీతారామపురం యూనియన్ ఆఫీస్ ఎదురు రోడ్డు నందు వ్యాయామ నిమిత్తమై నడకను కొనసాగిస్తున్న ఇరువురు మహిళలపై గుర్తు తెలియని వ్యక్తి కత్తి చూపించి బెదిరించగా ఒక మహిళ పరుగులు తీస్తూ దగ్గరలో ఉన్న కోళ్ల ఫారం నందు రక్షణ కల్పించుకొనగా, మరో మహిళా మెడలోని 4 సవర్ల గొలుసును లాక్కొని పోవడం జరిగింది. అది మరువక ముందే స్థానిక పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో గల హిందుస్థాన్ పెట్రోల్ బంకు వెనుక భాగంలోని భాగ్యనగర్ నందు సోమవారం అర్ధరాత్రి 30 సవర్ల బంగారం, వాటిలో కొన్ని వజ్రాలతో కూడిన నగలు, 3 లక్షల రూపాయల నగదు దోపిడీకి గురి అయినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దోపిడీకి ఉపక్రమించినటువంటి వ్యక్తి ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ వెనకవైపు ఉన్నటువంటి ఒకటి రెండు బిల్డింగులు చూసుకుంటూ చివరిగా మద్దిపాడు హిందుస్థాన్ పెట్రోల్ బంక్ యజమాని గంట రాంబాబు- శోభారాణి దంపతులు ఇంటిలో దొంగతనం జరిగింది. దంపతులు పెట్రోల్ బంక్ విధులు ముగించుకొని రెండో అంతస్తులు ఒక బెడ్ రూమ్లో నిద్రపోతున్నారు. అయితే దొంగతనానికి వచ్చినటువంటి వ్యక్తి రెండో అంతస్తులుని ద్వారం వద్ద ఉన్న మెయిన్ విండోను ఓపెన్ చేసి పక్కనే ఉన్నటువంటి కర్రకు సులేస్ తో గెడ కర్ర కట్టి దాని సహాయంతో ఇంటికి ఉత్తరం వైపు ఉన్నటువంటి తలుపులను తెలుసుకొని ఇంట్లోకి ప్రవేశించాడు. స్థానికుల సమాచారం మేరకు స్థానిక ఎస్సై టి శ్రీరామ్ జిల్లా ఉన్నత అధికారులకు సమాచారం అందించడం జరిగింది అనంతరం ఘటనా స్థలాన్ని ఏ. ఎస్. పి. శ్రీధర్, ఒంగోలు డీఎస్పీ యు. నాగరాజు, స్థానిక ఎస్ఐ టీ శ్రీరామ్, క్లూ టీం సభ్యులు పరిశీలించారు.

బాలుర హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి గార్లపేట రహదారిలో గల బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా హాస్టల్స్ లో వసతులను పరిశీలించారు. బీసీ బాలుర వసతి గృహంలో టాయిలెట్స్ అధ్వాన్నంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ బాలుర వసతి గృహంలో తాగేందుకు మంచినీరు లేదని, ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నామని, స్నానాలు చేసేందుకు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ హాస్టల్లో నూతనంగా బోర్ నిర్మిస్తామని, విద్యార్థులకు మంచినీటి సమస్య లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ ను పరిశీలించి హాస్టల్స్ లో ఉన్న సమస్యలను వార్డెన్సను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వార్డన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, వైసిపి నాయకులు రామన బోయిన శ్రీనివాస్ యాదవ్, వైసిపి బీసీ సెల్ కన్వీనర్ కంటు గురవయ్య, జానీ, తదితరులు పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌పై తప్పుడు ఆరోపణలొద్దు

విశాలాంధ్ర-సింగరాయకొండ: సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజపై జనసేన పార్టీ నాయకులు ఐనాబత్తిన రాజేష్ చేస్తున్న ఆరోపణలు వాస్తవం లేదని, కావాలనే ఉద్దేశ పూర్వకంగా సింగరాయకొండ పంచాయతీని టార్గెట్ చేస్తూన్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు కోటి మాదిగ అన్నారు. సింగరాయకొండ పంచాయతీకి తాటిపర్తి వనజ సర్పంచ్‌గా ఎన్నుకోబడిన దగ్గర నుంచే అభివృద్ధి జరుగుతుంది అని, అభివృద్ధి చేసే క్రమంలో తన సొంత నిధులతో కూడా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీలో నిధులు లేనప్పుడు వాళ్ళ అవసరాలకి వారి సొంత నిధుల నుండి జీతాలు ఇచ్చారు. ఏదైనా వాస్తవ రూపంలో మాట్లాడాలని అవాస్తవాలు మాట్లాడి ప్రజల్ని పక్కదారి మళ్లించే విధంగా ఉండకూడదు అన్నారు. విచారణ సమయంలో గ్రామ పంచాయితీకి కీలకమైన పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏ శరత్‌బాబు గ్రామపంచాయతీ రికార్డులను పోషించవలసిన జూనియర్ అసిస్టెంట్ శైలజ గ్రామ పంచాయతీ నిధులను దొంగ బిల్లులతో డ్రా చేయడానికి సహాయపడిన సురేష్ కంప్యూటర్ ఆపరేటర్‌లను సస్పెండ్ చేశారని అన్నారు. డి ఎల్ పి ఓ ఇచ్చిన నివేదిక ప్రకారం సర్పంచి పై చర్యలు తీసుకోమని అక్కడ నివేదికలో లేదు అన్నారు. సింగరాయకొండ పంచాయతీలో సర్పంచ్ ఎలాంటి అవినీతి చేయలేదని ఆ నివేదిక చదివితే మీకు అర్థం అవుతుంది అన్నారు. దళితుల మీద అసత్య ప్రచారాలు చేస్తున్నటువంటి వారు ఎంతటి వారైనా సహించేది లేదని ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు డొక్కా వినోద్ మాదిగ, గాలి సూర్య ప్రకాష్ మాదిగ, తగరం మహేంద్ర మాదిగ, వరప్రసాద్, రాజు, సంతోష్, తిమోతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నాడు బ్రిటీషర్లకు.. నేడు కార్పొరేట్లకు ఊడిగం

విశాలాంధ్ర-వెలిగండ్ల: నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగులోతున్న నేటి పాలకులే. ప్రస్తుత కార్పొరేట్ దొంగలకు ఊడిగం చేస్తు, ప్రజల హక్కులను అణిచివేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను ప్రతిఘటించి ఓడించడమే నాటి స్వాతంత్ర ఉద్యమం వీరులకు అర్పించే నిజమైన నివాళి అని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మొగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సాధించి 75 ఏళ్లు అయిన అమృత భారత్ ఉత్సవాలను ఘనంగా జరిపిన పాలకులు. ప్రజల సమస్యలకు వక్ర భాష్యం చెబుతున్నారు అన్నారు. రైతు జీవితం అప్పులతో ప్రారంభమై ఆత్మహత్యలతో ముగుస్తున్నా. వలస కూలీలు బ్రతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళుతున్నా. మురికివాడలలో ప్రజలు దుఠరమైన జీవితాలు గడుపుతున్నా. పౌష్టికాహారలేమితో పట్టెడన్నం కోసం పేదలు ఆకలితో అలమటిస్తున్నా. ఉన్న ఉపాధి పోయి నిరుద్యోగ సైన్యంలోకి కోట్లాదిమంది చేరిపోతున్నా చలించని పాలకులు. అదానీ లాంటి దోపిడి దొంగల కోసం పడే ఆరాటం జుగుప్స కలిగించేదిగా ఉందని అన్నారు. కార్మికులకు సమ్మె హక్కుయూనియన్ కనీస వేతనాలు పొందే హక్కు యాజమాన్యంతో బేరమాడే హక్కు పనిగంటలు, పెన్షన్ , ఉద్యోగ భద్రత హక్కును కాలరాస్తున్న మన పాలకులకు, నాటి బ్రిటీష్ పాలకులకు ఉన్న తేడా ఏమిటి అన్నారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్న మన పాలకులు, దేశభక్తి గురించి శుద్ధులు చెబుతున్నారన్నారు. దేశ ప్రజలందరికీ రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం దక్కించేందుకై ప్రజలను సమీకరించి పోరాడటమే నేటి మన కర్తవ్యం అన్నారు. నిరుద్యోగ యువతను సాధనంగా చేసుకొని దేశంలో విధ్వంసకర ఉద్యమాల కోసం పన్నుతున్న కుట్రలను వమ్ము చేయాలని అన్నారు.